అభివృద్ధికి కృషి చేయండి

ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధిని అందించడానికి ప్రభుత్వం సహకారాలు అందించాలని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. గురువారం ఎమ్మెల్యే సీఎంను కలిసి నాంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపట్టాలని విన్నవించారు. నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ,ఇందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అవసరమన్నారు.
– మెహిదీపట్నం సెప్టెంబర్ 26

అభివృద్ధి పనుల పరిశీలన

గోల్కొండ సెవన్ టూంబ్స్ చౌరస్తా జంక్షన్ అభివృద్ధికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. గురువారం గోల్కొండ సెవన్‌టూంబ్స్ చౌరస్తాలో జంక్షన్ అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. – మెహిదీపట్నం సెప్టెంబర్ 26

దూరవిద్య ఎంబీఏ పరీక్ష తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 26: ఓయూ దూరవిద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సీడీఈ) ద్వారా అందించే ఎంబీఏ కోర్సు పరీక్ష తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. సెమిస్టర్ వైస్ స్కీమ్ ఎంబీఏ మొదటి, రెండు, మూడు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఇయర్‌వైస్ స్కీమ్ ఎంబీఏ అన్ని సంవత్సరాల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 4 నుంచి నిర్వహించనున్నట్టు గతంలోనే ప్రకటించామని గుర్తుచేశారు. పరీక్షలను అదేరోజు నుంచి నిర్వహిస్తున్నప్పటికీ, పరీక్షలు నిర్వహించే తేదీలను మార్చినట్లు చెప్పారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

–డిప్యూటీ ఈఓ విజయలక్ష్మి

కాచిగూడ, సెప్టెంబర్ 26: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని హిమాయత్‌నగర్ జోన్ డిప్యూటీ ఈఓ ఎం.విజయలక్ష్మి అన్నారు. 68వ హెచ్‌డీఎస్‌జీఎఫ్ ఇంటర్ హిమాయత్‌నగర్ జోనల్ లెవల్ స్కూల్ పోటీల్లో భాగంగా గురువారం 14 ఏండ్ల బాలబాలికలకు ఖోఖో పోటీలను నిర్వహించారు. డిప్యూటీ ఈఓ ఎం.విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత అశయాలు, శిఖరాలను అధిరోహించి నైపుణ్యతను పెంపొందించుకోవడానికి కొత్త విషయాలను అధ్యాయనం చేయాలన్నారు. దీంతో మేధాశక్తిని పెంచుకోవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్,కళాశాల ప్రిన్సిపాల్ చిరంజీవి, డాక్టర్ బి.లక్ష్మయ్య గంగపుత్ర, లెక్చరర్ వి.ప్రసాద్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

30 రోజుల్లో డిజిటల్ హెల్త్ కార్డులు

సీఎం రేవంత్‌రెడ్డి

అంబర్‌పేట, సెప్టెంబర్ 26 : మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్ కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యానగర్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ దవాఖానను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, మాజీ ఎంపీ వి.హనుమంతరావులతో కలిసి గురువారం సాయంత్రం సీఎం ప్రారంభించారు. అనంతరం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని చెప్పారు. పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాల్సి ఉందని, ప్రతి ఒక్కరికీ విడివిడిగా హెల్త్ ప్రొఫైల్స్‌ను రూపొందించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల హెల్త్ ప్రొఫైల్స్‌ను డిజిటలైజ్ చేయాల్సి ఉందన్నారు. ఈ హెల్త్‌కార్డుల్లో గత చికిత్స వివరాలు పొందుపరుస్తారని తెలిపారు. దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ సంఘం ప్రతినిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎండీ శ్రీధర్ పెద్ది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏ రంగంలోనూ తక్కువేమి కాదని..!

తెలంగాణ బ్లైండడ్ స్పోర్ట్స్ అసిసియేషన్ ఆవిష్కరణలో వక్తలు

రవీంద్రభారతి, సెప్టెంబర్ 26 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ నూతనంగా రవీంద్రభారతిలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ప్రపుల్లారెడ్డి, తెలంగాణ బ్లైండ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నూతన తెలంగాణ బ్లైండ్ అసోసియేషన్‌ను ప్రారంభించారు. అనంతరం దీనికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమానికి వక్తలుగా విచ్చేసిన దైవజ్ఞశర్మ, ప్రపుల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ అంధ విద్యార్థులు నూతన బ్లైండ్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని క్రీడల్లో రాణించడం గొప్ప విషయమన్నారు.మేమ ఏ రంగంలో తక్కువ కాదని నిరూపించుకున్నారన్నారు.అంధత్వాన్ని లెక్కచేయకుండా అన్ని రంగాలలో రాణించడం అభినందనీయమన్నారు.ఫుట్‌బాల్,గోల్‌బాల్, జూడో, బైస్బాల్, కబడ్డీ క్రీడా రంగాలలో రాణిస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో కవి,సాహితీవేత్త డాక్టర్ చిక్క హరీష్‌కుమార్, నవీన్, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

అక్టోబర్‌లో ఐఎంఏ ఎన్నికలు

ఐఎంఏ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ చైర్మన్ డాక్టర్ పి విజయచందర్ రెడ్డి

నేటి నుంచి అక్టోబర్ 10 వరకు నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ

కోటిలోని ఐఎంఏ రాష్ట్ర శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐఎంఏ రాష్ట్ర ఎలక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ పి విజయచందర్ రెడ్డి తదితరులు

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 26 : అల్లోపతి వైద్య రంగంలో అతిపెద్ద ఎన్జీవోగా కొనసాగుతున్న ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర శాఖ ఎన్నికలకు సిద్ధమైందని ఐఎంఏ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ చైర్మన్ డాక్టర్ పి విజయ చందర్ రెడ్డి అన్నారు.ఈ మేరకు గురువారం కోటిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎలక్షన్ కమిషన్ కన్వీనర్ డాక్టర్ విజయేందర్‌రెడ్డి, కమిషన్ సభ్యులు డాక్టర్ పీఆర్ సాయికుమార్,రాష్ట్ర శాఖ కార్యదర్శి డాక్టర్ జే విజయ్‌రావు, కోశాధికారి డాక్టర్ రాజేందర్ కుమార్ యాదవ్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఐఎంఏ 4 లక్షల సభ్యత్వం కలిగిన అతిపెద్ద ఎన్జీవో సంస్థ అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర శాఖలో 20 వేల మంది సభ్యులతో 76 శాఖలతో అల్లోపతి వైద్యుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతుందన్నారు. కాగా అక్టోబర్ 31తో ప్రస్తుత ఐఎంఏ రాష్ట్ర శాఖ పదవీ కాలం ముగియడంతో ఎన్నికలకు శ్రీకారం చుట్టారు.

- ఈ నెల 27 నుంచి అక్టోబర్ 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని ఆయన వివరించారు.
- 11 నుంచి స్క్రూటీ, 15న ఎన్నికల బరిలో నిలిచే పోటీదారుల తుది జాబితాను విడుదల చేస్తామన్నారు.
- అక్టోబర్ 16 నుండి 26 వరకు పోటీ అభ్యర్థులు ప్రచారం నిర్వహించుకునేందుకు 11 రోజుల సమయాన్ని కేటాయించడం జరిగిందని అన్నారు.
- అక్టోబర్ 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు కొనసాగుతాయన్నారు.
- ఈ ఎన్నికలు 17 పోస్టులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 76 శాఖలను మూడు జోన్‌లుగా నిర్ణయించడమైందని వివరించారు.
- ఈ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా 550 మంది వైద్యులు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు.
- ఎన్నికలు పూర్తయిన అనంతరం రాత్రి 7.30 గంటల నుంచి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మొదలుకానుందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం

అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రజకులు

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 26: తెలంగాణ రజక జాతిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని రజక సంఘం నాయకులు పెద్దాపురం కుమార స్వామి ఆరోపించారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద గురువారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజక కులానికి సంబంధించిన వ్యక్తిని ఉత్సవ కమిటీకి ప్రభుత్వం నియమించకపోవడాన్ని నిరసిస్తూ అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో రాజకీయ పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకు పోయి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిని అధికారంగా నిర్వహించేలా కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర వల్లి శంకర్‌ను చాకలి ఐలమ్మ ఉత్సవకమిటీ చైర్మన్‌గా నియమించి రజక సంఘాలను, నాయకులను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రజకఉద్యమకారులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రజక సంఘాల నేతలు మొగ్గ అనిల్, కె. సంపత్, దుబ్బాక రమేష్, అంజలి,రాధిక, అంజన్న, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ బాలు పాటలు చిరస్థాయిగా నిలుస్తాయి

బాలు వర్ధంతి సందర్భంగా స్వరార్చన చేసి నివాళులర్పించిన గాయనీ గాయకులు

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 26: ఎస్.పి.బి సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో గాన గాంధర్వుడు, పద్మవిభూషణ్ డాక్టర్ ఎస్.పి బాల సుబ్రహ్మణ్యం 4వ వర్ధంతిని పురస్కరించుకుని పలువురు గాయనీ గాయకులు బాలు పాటలతో స్వరార్చన చేసి ఘనంగా నివాళులర్పించారు. బాలు ఆలపించిన పాటలు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తాయని నిర్వాహకులు గోవింద్ ఆచార్య, చెన్ను హరే రాము అన్నారు. సంగీ త దర్శకులు చరణ్ అర్జున్, డేవిడ్ రాజు, శ్రీనివాస్‌రెడ్డి, పి.రవి కాంత్,విజయ్ పాల్గొన్నారు. యువ గాయకులు కృష్ణ చైతన్యతో పాటు పలువురు బాలు పాటలను ఆలపించి శ్రోతలను అలరించారు.

బతుకమ్మ నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేయండి

కార్వాన్, సెప్టెంబర్ 26 : దసరా ఉత్సవాలలో భాగంగా తెలంగాణలో ఘనంగా నిర్వహించే పండుగ బతుకమ్మ పండుగ అని శివ శంకర క్రాంతి సేవా సమితి అధ్యక్షుడు పడాల అనంత కృష్ణ అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు సరైన వసతులు లేవని గురువారం ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఘాట్‌లో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యార్థులు కరాటే నేర్చుకోవాలి

పతకాలు సాధించిన విద్యార్థులతో డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి,విద్యార్థులు

కాచిగూడ,సెప్టెంబర్ 26: కరాటే నేర్చుకోవడానికి విద్యార్థులు ముందుకు రావాలని వరల్డ్ రికార్డ్స్ హోల్డర్, కరాటే మాస్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి అన్నారు. 68వ హెచ్‌జీఎఫ్ ఇంటర్ స్కూల్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ఈ నెల 23 నుంచి 25 వరకు ఎల్బీ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల్లో జీవీఆర్ కరాటే అకాడమీ నుంచి 10 మంది విద్యార్థులు పాల్గొని 2 బంగారు, 2 రజితాలు,1 క్యాంస పతకాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మ రక్షణ కోసం కరాటేను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు,వెంకట్‌రమణ,రాజేశ్వరి చౌహాన్, బాలాజీ,అమృతారెడ్డి, ప్రశాం త్, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

మెహిదీపట్నం హుమాయూన్‌నగర్‌లో కూల్చివేతలు చేస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

మెహిదీపట్నం సెప్టెంబర్ 26 : నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం విజయ్‌నగర్ కాలనీ డివిజన్‌లో ఉన్న హుమాయూన్‌నగర్‌లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను గురువారం జీహెచ్ ఎంసీ సర్కిల్ –12 టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఇంటి నెంబర్ 10–4–357లో ఉన్న గ్రీన్ అవెన్యూ అపార్టుమెంట్‌లో అక్రమంగా నిర్మించిన వాచ్‌మెన్ గదిని ఏసీపీ కృష్ణమూర్తి ఆదేశాలతో సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్ రావు నేతృత్వంలో చైన్‌మెన్ నర్సింగ్ సిబ్బందితో కలిసి కూల్చివేశారు.

స్టడీ టూర్‌లో భాగంగా..

జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ల స్టడీ టూర్లో భాగంగా గురువారం అస్సాం ముఖ్యమంత్రిని హేమంత విశ్వశర్మను జియాగుడా కార్పొరేటర్ బోయిని దర్శన్ దంపతులు కలిసి సన్మానించారు. – కార్వాన్

గోశాలలు ఏర్పాటు చేయాలి

గోవులకు పశుగ్రాసం అందజేస్తున్న గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్

కాచిగూడ,సెప్టెంబర్ 26: దేశ వ్యాప్తంగా ఉన్న దేవాలయాలకు అనుబంధంగా గోశాలలు ఏర్పాటు చేయాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ అన్నారు.షిర్డీ సాయి బాబా సేవా సమాజ్,లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ ఆధ్వర్యంలో గురువారం గోవులకు పశుగ్రాసం అందజేశారు.కుద్బిగూడ ఫెడరేషన్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ మాట్లాడుతూ దేవుళ్లకు పెడుతున్న నైవేద్యాలు,లడ్డూలు,ప్రసాదాలు కల్తీమయంగా మారుతున్న ఘటనలు వెలుగులోకి వస్తుండడంతో భక్తులు ప్రసాదాలు తీసుకోవాలంటేనే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌చంద్‌మునోద్,మంజుల మునోద్,విక్రమ్ చాండక్,రాంకోటేశ్వర్ రావు,చాకీరాజు, కోటిరాజు, ఆశీన్‌సోని, ద్వారక,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు

రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలి

రవీంద్రభారతి,సెప్టెంబర్ 26 :తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులకు రూ.10వేల చొప్పున పెన్షన్ చెల్లించాలని తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ చైర్మన్ రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్రస్థాయి సదస్సులో రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.12లక్షల ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. ఈ సదస్సులో జేఏసీసీ కో–చైర్మన్ మేకల సారయ్య,మాజీ ఏడీజీపీ కూచిపూడి బాబురావు, బిషాప్ భాస్కర్, డాక్టర్ వి. విద్యాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే మత్తుమందు దొంగలు రిమాండ్

కాచిగూడ, సెప్టెంబర్ 26: జల్సాలకు అలవాటు రద్దీగా ఉన్న రైళ్లను ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురిని కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ ఎస్ఎన్ జావేద్, కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. లక్నోకు చెందిన సురేందర్(38), అంబర్‌పేటకు చెందిన జాన్ మహ్మద్ చౌదరి(37), ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన క్రిశ్ కుమార్(22), దిలీప్ వర్మ (19) కలిసి ఈ నెల 18వ తేదీన బెంగళూరుకు వెళ్లడానికి కాచిగూడ రైల్వే స్టేషన్‌లో మైసూర్ వెళ్లే రైలు ఎక్కి జనరల్ బోగీలో కూర్చున్నారు. అదే రైలులో కర్ణాటకకు చెందిన సిద్దేశ్ అనే వ్యక్తి కూడా ఎక్కి.. జనరల్ బోగీలో కూర్చున్నాడు. ఈ నలుగురు వ్యక్తులు కలిసి మాటా మాటా కలుపుతూ ఆల్‌ప్రోక్స్ ట్యాబ్‌లెట్స్‌ను ఫౌడర్ చేసి.. ఆ మత్తు పౌడర్‌ను బిస్కట్లకు కలిపి.. సిద్దేశ్‌కు ఇచ్చారు. సిద్దేశ్ మత్తులోకి వెళ్లగానే అతడి వద్దనుంచి ఏడు తులాల బంగారు నగలు, రూ.50 వేల నగదు దోచుకెళ్లారు. మత్తులో నుంచి స్పృహలోకి వచ్చిన సిద్దేశ్.. రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రైల్వే పోలీసులు నలుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా.. చేసిన దొంగతనం ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి 6 తులాల బంగారు నగలు స్వాధీనం చేసుకున్న పోలీసులు.. గురువారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్స్ బీజీ ప్రసాద్‌రావు, సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ధీర వనిత..చాకలి ఐలమ్మ

కాచిగూడ, సెప్టెంబర్ 26: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విరోచితంగా పోరాడిన తెలంగాణ ముద్దుబిడ్డ చాకలి ఐలమ్మ అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోనె ప్రదీప్ రావు అన్నారు. పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నవయువక రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఐలమ్మ విగ్రహానికి గోనె ప్రదీప్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నవయువక రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని నృత్య గురువులు కళాకృష్ణ, వనజా ఉదయ్ తదితరులు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. –తెలుగు యూనివర్సిటీ

చిట్యాల ఐలమ్మ జయంతిలో..బీసీ నాయకులు

కార్వాన్: నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో చిట్యాల(చాకలి) ఐలమ్మ చూపిన తెగువ, ధైర్య సాహసాలు, ప్రజల్ని చైతన్యవంతులను చేయడం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని బీసీ ఐక్య వేదిక ప్రతినిధులు పేర్కొన్నారు. చిట్యాల ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని శారదానగర్ చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కార్వాన్ బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న బీసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన వర్గాల స్ఫూర్తి ప్రధాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు టి. జీవన్ సింగ్, బంగారి ప్రకాష్, నాగారం వేణు గౌడ్, కొల్లూరి అనీల్ కుమార్, దేవర శ్రీనివాస్, దేవర వంశీ, టి.అరుణ్ కుమార్, రాములు, మల్లి కార్జున్, శంకర్, అంబటి శ్రీనివాస్, సంతోష్, జింక క్రిష్ణ, నర్సింగ్‌రావు, వెంకటేష్, కృష్ణ, రాకేష్, సాయి కుమార్, మహేష్, కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు నివాళి:

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కార్వాన్ రజక సంఘం ఆధ్వర్యంలో గిర్కపల్లిలోని ధోబీఘాట్‌లో ఆమె చిత్రపటానికి కార్వాన్ రజక సంఘం నాయకులు అశోక్ కుమార్, ప్రేం, బాబు, గోపాల్, శ్యాం, నర్సింగ్, కుమార్ తదితరులు కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.

గుడిమల్కాపూర్ డివిజన్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన కార్వాన్ బీసీ ఐక్య వేదిక ప్రతినిధులు

కార్వాన్ రజక సంఘం ఆధ్వర్యంలో గిర్కపల్లిలోని ధోబీఘాట్‌లో..

నవయువక రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం గోల్నాకలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు హాజరై నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్ తదితరులు

చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోనె ప్రదీప్‌రావు,తదితరులు

సన్మానం: కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైన బోగి బాల్‌రాజ్‌ను బీఆర్ఎస్ నాయకులు గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వసంత్‌రెడ్డి,దసరా ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి గౌతం అనిల్ ,కోశాధికారి పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL FAMILY COURT, KALPATRU COMPLEX, FAMILY COURTS COMPLEX AT HYDERABAD
F.C.O.P. NO. 162 of 2024
Between:
C. Rajini, W/o. K.Shankeshwar ...Petitioner
And
K.Shankeshwar, S/o. Late Durgappa ...Respondent
To
K.Shankeshwa, S/o. Late Durgappa, Aged about 55 years, Occ: NIL, R/o. H.No. 14-10-367, Jumerat Bazaar, Lower Dhoolpet, Hyderabad.
Please take notice that the above suit is filed for Divorce under Hindu Marriage Act 1955. The Hon'ble Court permitted the petitioner to take out notice by way of paper publication on the Respondent i.e., K.Shankeshwar. The said F.C.O.P. stand posted to 23-10-2024 for your appearance. Please make it convenient to attend before the Hon'ble Court at 10-30 AM on 23-10-2024 by person or through an Advocate, failing which the matter will be decided in your absence.
//By order of the Court//
Sd/- M/s B.MOHAN & ASSOCIATES
Advocates
Office:- MIG-59, Nandanavanam Colony, Bathkammakunta, Bagh Amberpet, Hyderabad-13, **Cell # 9948077678.**